TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 339 | శనివారం 21 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



తెలంగాణ శాసనసభ

## సోమవారానికి వాయిదా

తెలంగాణ శాసనసభ( వాయిదా పడింది. ఈరోజు సభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.3,24,234 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు ఆర్థిక మంత్రి. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్ ప్రసంగం పూర్తి అయిన అనంతరం స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు.

వార్త 2లో

# రూ. 3.24 లక్షల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి

- రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యం
- ప్రజల సేవకుల లాగా పని చేస్తున్నాం
- గతంలో జరిగిన ఆర్థిక తప్పిదాలను సరిదిద్దుతూ
- అట్టడుగు వర్గాల సంక్షేమానికి ఈ బడ్జెట్
- ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క

వివరాలు 2లో..





తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని ఆవిష్కరిస్తూ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3,24, 234 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెం బ్లీలో ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వాల ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతూ, ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



## కల్తీ చేస్తే కఠిన చర్యలు.. డీసీపీ గైక్వాడ్ వైభవ్ హెచ్చరిక

నగరంలో ఆహార కల్తీపై కట్టుదిట్టమైన చర్యలకు పోలీసులు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్.. మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు.

వార్త 2లో

## విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్

హైదరాబాద్,

విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అందరికి బ్రేక్ పాస్ట్ పథకాన్ని అందిస్తామని ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. అలాగే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకుని వస్తున్నామన్నారు. ఈ పథకాలను 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్లు వివరించారు. శుక్రవారం తెలంగాణ అసెంబ్లీలో ఈ ఏడాది వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. దివ్యాంగ, శారీరక వైకల్య విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీ చేస్తామని తెలిపారు. సంక్షేమ స్కూళ్లలో వసతుల మెరుగుకు చర్యలు



చేపడతామన్నారు. అందుకోసం రూ.100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పాలిటెక్నిక్ కాలేజీల్లో 15 కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. అలాగే స్కిల్ యూనివర్సిటీని విద్యా శాఖ పరిధిలోకి తీసుకు వస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

## ఇదో బోగస్ బడ్జెట్.

- ఆరు గ్యారెంటీలకు ఘోరీ కట్టారు
- ఈ బడ్జెట్‌లో సకల జనులకు దక్కింది గుండుసున్నా
- ఈ ప్రభుత్వంలో స్కాంలు తప్ప స్కీములు ఏమీ లేవు
- టెండర్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద లేదు
- బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు



వార్త 2లో

## బిజెపి నేతలు బిసిల గురించి మాట్లాడితే హాస్యాస్పదంగా ఉంది : మహేష్ గౌడ్

హైదరాబాద్:

బిసిల గురించి బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు ఒక్కటయ్యారనడానికి ఇంతకంటే నిదర్శనం లేదు అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిజెపి నేతలు బిసిల గురించి మాట్లాడితే హాస్యాస్పదంగా ఉందని, బిజెపి రాష్ట్రాధ్యక్ష పదవి, బిజెపి ఎల్పి పదవుల్లో అగ్రవర్ణ నేతలే ఉన్నారని మహేష్ గౌడ్ తెలియజేశారు. బిసిల రిజర్వేషన్ల కోసం తాము బిల్లు తీసుకొస్తే.. దానిని బిజెపి తొక్కిపెట్టిందని, రాష్ట్రంలో డ్రగ్స్ పట్టుబడితే బిజెపి నేతలు మాట్లాడలేదని విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు మిలాఖత్ అయ్యారని మహేష్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు.






2

## బీసీల ఆగ్రహం చూస్తారు.. ప్రభుత్వంపై గంగుల కమలాకర్ ఫైర్

## కేంద్రమంత్రికి కర్నాటక సీఎం లేఖ

హైదరాబాద్:

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా భారత్‌లో తీవ్రంగా గ్యాస్ సంక్షోభం నెలకొంది. గ్యాస్ కొరత వల్ల బెంగళూరులో వ్యాపారాలు మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో వాణిజ్య ఎల్‌పిజి గ్యాస్ కొరతని తీర్చాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రికి లేఖ రాశారు. బెంగళూరులో నెలకొన్న గ్యాస్ కొరత ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని, గ్యాస్ కొరతను తీర్చుడానికి హర్దీప్ సింగ్ పూరి తక్షణమే జోక్యం చేసుకోవాలని సిద్ధరామయ్య తన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టింది.



2

## ఆ 11 దేశాల గగన తలంలోకి వెళ్లొద్దు..డీజీసీఏ



2

## కువైట్‌లోని కీలక రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి

# రూ. 3.24 లక్షల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి

## రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యం

### ప్రజల సేవకుల లాగా పని చేస్తున్నాం

### గతంలో జరిగిన ఆర్థిక తప్పిదాలను సరిదిద్దుతూ

### అట్టడుగు వర్గాల సంక్షేమానికి ఈ బడ్జెట్

### ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని ఆవిష్కరిస్తూ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3,24,234 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వాల ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతూ, ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

**బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**

తాము గత పాలకుల వలె కాకుండా, ప్రజల సేవకుల లాగా పని చేస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షేమానికి ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశామన్నారు. గతంలో జరిగిన ఆర్థిక తప్పిదాలను సరిదిద్దుతూ, రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకు కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నామని సభకు వివరించారు. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు, రాజకీయ అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్ అటు సంక్షేమానికి, ఇటు అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ రూపొందించామని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయం, విద్య, వైద్య రంగాలకు గతంలో కంటే మెరుగైన కేటాయింపులు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# తెలంగాణ శాసనసభ సోమవారానికి వాయిదా

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ శాసనసభ( వాయిదా పడింది. ఈరోజు సభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.3,24,234 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు ఆర్థిక మంత్రి. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్ ప్రసంగం పూర్తి అయిన అనంతరం స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు.

## బీఆర్ఎస్ వాకౌట్

కాగా... ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం కొనసాగతుండగానే సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. అన్ని వర్గాలను మోసం చేశారంటూ.. చెవిలో పూలు పెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. బడ్జెట్ ప్రతులను చించివేశారు. బడ్జెట్ మొత్తం మోసం.. మోసమంటూ బీఆర్ఎస్ సభలో నిరసనలు తెలిపింది. ఆరు గ్యారంటీలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవంటూ బీఆర్ఎస్ నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు.

## బడ్జెట్ ప్రతులను చించడం బాధాకరం: దానం నాగేందర్

సభ నుంచి బీఆర్ఎస్ నేతల వాకౌట్‌పై ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రసంగం ముగిసే వరకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నీళ్లు కూడా తాగలేదన్నారు. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం బడ్జెట్‌ను విమర్శిస్తూ చెవిలో పువ్వులు పెట్టుకొని వెళ్లిపోయారని మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్ రావు బడ్జెట్ ప్రతులను చించివేయడం బాధాకరమన్నారు. ఈ బడ్జెట్ పేదలు, బీసీ, ఎస్సీ, విద్యార్థులకు ఉపయోగకరమైనదన్నారు. పేదలు, విద్యార్థుల గురించి మాట్లాడే సమయంలోనే బీఆర్ఎస్ వాళు వెళ్లిపోయారని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు.

# కల్తీ చేస్తే కఠిన చర్యలు.. డీసీపీ గైక్వాడ్ వైభవ్ హెచ్చరిక

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

నగరంలో ఆహార కల్తీపై కట్టుదిట్టమైన చర్యలకు పోలీసులు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్.. మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. ఈ ప్రత్యేక బృందంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ సిబ్బంది కలిసి సుమారు 32 మంది సభ్యులు ఉంటారని గైక్వాడ్ వైభవ్ తెలిపారు. వీరు జీహెచ్ఎంసీ ఫుడ్ ఇన్స్పెక్టర్లతో కలిసి నగరవ్యాప్తంగా జాయింట్ రైడ్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఆహార పదార్థాల్లో కల్తీ ఎక్కువగా జరుగుతోందని.. ముఖ్యంగా పాలు, నాన్-వెజ్ కల్తీ చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ సమస్యను అరికట్టేందుకు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, పదే పదే ఇలాంటి కార్యకలాపాల్లో పట్టుబడితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా, కల్తీ ఆహారం విక్రయించే దుకాణాలను సీజ్ చేసే చర్యలూ చేపడతామని తెలిపారు. కల్తీ ఆహార పదార్థాల గురించి సమాచారం ఉంటే వెంటనే 8712661212 నంబర్‌కు వివరాలు అందించవచ్చని నగర ప్రజలకు సూచించారు.

# బీసీల ఆగ్రహం చూస్తారు.. ప్రభుత్వంపై గంగుల కమలాకర్ ఫైర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్(మీూా +ఖుఅస్త్రబశ్రీఖు ఖుఎఖశ్రీఖుఎఖుతీ) తీవ్ర విమర్శలు గుప్పించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీలకు కేటాయించాల్సిన రూ.20 వేల కోట్ల బడ్జెట్ ఎటు పోయిందని ప్రశ్నించారు. ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని.. వారిని మోసం చేసిందని ఆరోపించారు. తులం బంగారం ఇస్తామని ఇవ్వకుండా చెవిలో పూలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వ డొల్లతనం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చిందని మంత్రి ప్రకటించారని.. ఇప్పుడేమో కేసీఆర్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అబద్ధాలు చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బడ్జెట్‌లో కోతల విధించారని.. ఇంతలా కోతల విధించిన బడ్జెట్‌ను ఇప్పుడే చూస్తున్నానని విమర్శించారు. బీసీల ఆత్మగౌరవ భూములను లాగే ప్రయత్నాలు చేస్తున్నారని.. బీసీల చెవిలో పువ్వులు పెట్టి మోసం చేశారని ఆరోపించారు. త్వరలోనే బీసీల ఆగ్రహం చూస్తారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు.

# ఆ 11 దేశాల గగనతలంలోకి వెళ్లొద్దు: డీజీసీఏ

హైదరాబాద్: మధ్యప్రాచ్యంలో యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా ఇరాన్‌తో సహా 11 దేశాల గగనతలంలోకి వెళ్లొద్దని భారత విమానయాన సంస్థలకు విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ కఠినమైన సూచనలు జారీ చేసింది. ఇరాన్ సైనిక, ఇంధన కేంద్రాలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఆ ప్రాంతంలోని గగనతలం తీవ్ర ప్రమాదకర స్థితిలో ఉందని వచ్చిన నివేదికల తర్వాత ఈ చర్య తీసుకున్నారు. ఇరాన్, ఇజ్రాయెల్, లెబనాన్, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఒమన్, ఇరాక్, జోర్డాన్, కువైట్, ఖతార్ దేశాల గగనతలాలను 'అధిక ప్రమాదం'గా ఉన్న జాబితాలో చేర్చారు. ఈ దేశాల మీదుగా అన్ని ఎత్తులలోనూ విమాన ప్రయాణాలను నివారించాలని ఆ ఆదేశంలో పేర్కొన్నారు. ఒకవేళ ఒమన్, సౌదీ అరేబియా మీదుగా విమానాలను నడపాల్సి వస్తే, 32,000 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో మాత్రమే ప్రయాణించాలని డీజీసీఏ స్పష్టం చేసింది. అత్యాధునిక క్షిపణులు, డ్రోన్‌ల ఉనికి పౌర విమానాలకు ముప్పు కలిగిస్తుందని డీజీసీఏ హెచ్చరించింది. విమానాలను తప్పుగా గుర్తించే లేదా అవి సైనిక కార్యకలాపాలలో పాలుపంచుకునే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా, ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వంటి విమానయాన సంస్థలు పశ్చిమ ఆసియా దేశాలకు తమ సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశాయి. యూరప్, అమెరికాకు వెళ్లే విమానాలను ఎక్కువ దూరాలున్న సురక్షిత మార్గాలకు మళ్లిస్తారు. దీనివల్ల ప్రయాణ సమయాలు పెరుగుతాయి. ప్రస్తుత మార్గదర్శకాలు మార్చి 28 వరకు అమలులో ఉంటాయని, పరిస్థితిని అంచనా వేసిన తర్వాత వాటిని సవరిస్తామని డీజీసీఏ తెలిపింది. సిరియా, యెమెన్ గగనతలాన్ని నివారించాలన్న మునుపటి ఆదేశం ఇప్పటికీ అమలులో ఉంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశం పరిస్థితిని సమీక్షించింది. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, టిక్కెట్ల ధరలను అధికంగా పెంచకుండా చూసుకోవాలని విమానయాన సంస్థలకు సూచించారు. మధ్యప్రాచ్యంలో ఉన్న భారతీయుల భద్రతను నిర్ధారించడానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో కలిసి కేంద్ర ప్రభుత్వం కూడా కృషి చేస్తోందని తెలిపింది.

# ఇదో బోగస్ బడ్జెట్.

### ఆరు గ్యారెంటీలకు ఘోరీ కట్టారు

### ఈ బడ్జెట్‌లో సకల జనులకు దక్కింది గుండుసున్నా

### ఈ ప్రభుత్వంలో స్కాంలు తప్ప స్కీములు ఏమీ లేవు

### టెండర్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద లేదు

### బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బడ్జెట్‌పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరు గ్యారెంటీలకు ఘోరీ కట్టారని విమర్శించారు. అన్ని రంగాలకు మొండిచేయి చూపారని అన్నారు. ఈ బడ్జెట్‌లో సకల జనులకు దక్కింది గుండుసున్నా అని ఎద్దేవా చేశారు. అంకెల గారడీ, మాటల గారడీ తప్ప బడ్జెట్‌లో ఏమీ లేదని అన్నారు. బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పరిస్థితి బాగా ఉందని చెబుతున్నారని, మరోవైపు మూడేళ్లు కాకుండానే మూడున్నర లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో స్కాంలు తప్ప స్కీములు ఏమీ లేవని ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో అవినీతి జరిగిందని స్వయంగా మంత్రి కుమార్తె ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. బడ్జెట్‌ను చూస్తుంటే ఇదో బోగస్ బడ్జెట్ అని అర్థమవుతోందని హరీశ్ రావు విమర్శించారు. గతంలో నిధులు కూడా ఖర్చు చేయని పథకాలకు మళ్లీ నిధులు కేటాయించడమేమిటని ప్రశ్నించారు. పెట్టుబడులు, ఉద్యోగ కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదని అన్నారు. ఈ ప్రభుత్వానికి టెండర్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద లేదని అన్నారు. ఇది కాంగ్రెస్ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. వెనుక పిరాయింపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకుని భట్టి విక్రమార్క రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పడిపోయిందని అన్నారు. క్యూర్, రేర్, ప్యూర్ పేరుతో హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని మండిపడ్డారు. కూల్చడాల మీద ఉన్న ప్రేమ నిర్మించడంపై లేదని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇండస్ట్రియల్ డీజిల్ ధరల మోత... లీటర్ పై ఏకంగా రూ.22 పెంపు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు దేశీయ ఇంధన ధరలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధ వాతావరణం కారణంగా క్రూడ్ ఆయిల్ ధరలు భగ్గుమనడంతో, చమురు మార్కెటింగ్ కంపెనీలు ధరలను భారీగా పెంచాయి. ముఖ్యంగా పరిశ్రమల్లో వాడే బల్క్ డీజిల్ (ఇండస్ట్రియల్ డీజిల్) ధరను లీటరుకు ఏకంగా రూ.22.03 పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. శుక్రవారం నుంచి ఈ కొత్త ధరలు అమలులోకి వచ్చాయి. ఈ పెంపుతో లీటరు ఇండస్ట్రియల్ డీజిల్ ధర రూ.87.57 నుంచి రూ.109.59కి చేరింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) కూడా తన ధరలను సవరించింది. సాధారణ వాహనాల్లో కాకుండా ఫ్యాక్టరీలు, షాపింగ్ మాల్స్, నిర్మాణ రంగంలోని భారీ యంత్రాలు, జనరేటర్లలో ఈ ఇండస్ట్రియల్ డీజిల్‌ను వినియోగిస్తారు. దీని ధర పెరగడం వల్ల పరిశ్రమల ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరుగుతుంది. ఈ భారం పరోక్షంగా రవాణా, ఇతర వ్యాపార కార్యకలాపాలపై పడి చివరికి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, స్పీడ్, పవర్ వంటి ప్రీమియం పెట్రోల్ రకాల ధరలను కూడా లీటరుకు రూ.2.09 మేర పెంచారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ముడి చమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని అంచనా వేస్తున్నారు.



# కువైట్‌లోని కీలక రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి

గల్ఫ్ దేశాల్లోని కీలక చమురు సదుపాయాలపై ఇరాన్ దాడులు ఉధృతం చేసింది. కువైట్‌లో కీలకమైన మినా అల్ అహ్మదీ చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడికి పాల్పడింది. ఇటీవల ఖతార్‌లోని రస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం, సౌదీ అరేబియాలోని అరామ్‌కో చమురుక్షేత్రంపై ఇరాన్ దాడులు చేసింది. రంజాన్ పండుగ తరుణంలో ఈ దాడి జరిగింది. పశ్చిమాసియాలోని అతిపెద్ద ఆయిల్ రిఫైనరీలలో ఈ మినా అల్ అహ్మదీ కూడా ఒకటి. డ్రోన్ దాడి నేపథ్యంలో రిఫైనరీలో భారీగా మంటలు చెలరేగాయి. అధికారులు వాటిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ దాడి నేపథ్యంలో ఎవరైనా గాయపడ్డారా, ఆస్తి నష్టం ఎంత అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ రిఫైనరీ నిత్యం 7,30,000 బ్యారెళ్ల చమురును శుద్ధి చేస్తుంది. మరోవైపు, దుబాయ్ నగరం పైకి ఇరాన్ భారీ స్థాయిలో డ్రోన్లు ప్రయోగించింది. దుబాయ్ వైమానిక రక్షణ వ్యవస్థలు వాటిని అడ్డుకున్నాయి. ఈ క్రమంలో భారీ పేలుళ్లు వినిపించాయి. తమపై దూసుకొచ్చిన ఒక క్షిపణిని అడ్డుకున్నట్లు బహ్రెయిన్ తెలిపింది. క్షిపణి శకలాలు పడటంతో ఓ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి.

# ఇరాన్-ఇజ్రాయెల్ టెన్షన్: చివరి గంటలో లాభాలను కోల్పోయిన మార్కెట్లు



భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం నాడు లాభాలతో ముగిసినప్పటికీ, చివరి గంటలో అమ్మకాల ఒత్తిడితో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి వెనక్కి తగ్గాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య మళ్లీ ఉద్రిక్తతలు పెరగడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగాయి. ఈ పరిణామం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 325.72 పాయింట్లు లాభపడి 74,532.96 వద్ద, నిఫ్టీ 112.35 పాయింట్లు పెరిగి 23,114.50 వద్ద స్థిరపడ్డాయి. ట్రేడింగ్ చివరి గంటలో మధ్యప్రాచ్యంలో దాడులు జరిగినట్లు వార్తలు రావడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరిగాయి. ఇది గ్లోబల్ ఎనర్జీ సరఫరాపై ఆందోళనలను రేకెత్తించింది. భారత్ వంటి చమురు దిగుమతులపై ఆధారపడిన దేశాలకు ఇది ప్రతికూల అంశం కావడంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో సూచీలు రోజు గరిష్ఠాల నుంచి కిందకు జారాయి. ఈ ప్రభావం బ్రాడర్ మార్కెట్లపైనా కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.67 శాతం లాభంతో ముగియగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ కేవలం 0.09 శాతం లాభంతో సరిపెట్టుకుంది. రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ రియల్టీ సూచీ సుమారు 1 శాతం క్షీణించింది. దీనికి భిన్నంగా, ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ వంటి రంగాలు మంచి లాభాలను నమోదు చేశాయి. మరోవైపు, డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చరిత్రాత్మక కనిష్ఠానికి పడిపోయింది. శుక్రవారం ట్రేడింగ్‌లో 1.17 శాతం నష్టపోయి 93.71 వద్ద ముగిసింది. టెక్నికల్‌గా నిఫ్టీకి 23,350 పాయింట్ల వద్ద బలమైన నిరోధం ఉందని, 23,000 స్థాయిని కోల్పోతే మరింత దిద్దుబాటుకు అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో మార్కెట్లు భౌగోళిక రాజకీయ పరిణామాలు, చమురు ధరల కదలికలను నిశితంగా గమనిస్తాయని భావిస్తున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ మల్లన్న కళ్యాణం

### భక్తులతో కిక్కిరిసిన దేవాలయం





బన్సీలాల్పేట్, మార్చి 20: బన్సీలాల్పేట్ డివిజన్ బోలక్పూర్‌లోని ప్రసిద్ధ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ మల్లన్న కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన శివసత్తులు, భక్తుల కోలాహలంతో దేవాలయం కళకళలాడింది. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య సంప్రదాయబద్ధంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు. అగ్నిగుండాలు, ప్రత్యేక పూజలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది. పసుపు బండారుతో ఆలయం పరిసరాలు పసుపుమయంగా మారి భక్తి వాతావరణాన్ని తలపించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆయనకు పూర్ణకుండంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, దేవాలయం మాజీ చైర్మన్ శ్రీరాములు, నాయకులు లక్ష్మీపతి, నాగలక్ష్మి, మహేందర్ గౌడ్, శంకర్, దేవేందర్, కుమార్ యాదవ్, అరుణ్ గౌడ్, విజయ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీ మల్లన్న ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున కళ్యాణోత్సవం నిర్వహించడం ఆనందకరమన్నారు.

# ఓయూకు 1000 కోట్లు కేటాయింపు

## సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

అన్వేషనేత్రం ప్రతినిధి







హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీకి ?1000 కోట్లు, చాకలి వీరనారి ఐలమ్మ యూనివర్సిటీకి ?400 కోట్లు కేటాయించిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ, విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ?26,674 కోట్లు కేటాయించడం ఎంతో హర్షణీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా గత డిసెంబర్‌లో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించిన సభలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉస్మానియా యూనివర్సిటీకి ?1000 కోట్లు కేటాయించడం విద్యార్థులు, అధ్యాపకుల ఆశలను నెరవేర్చిన నిర్ణయమని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం రాష్ట్ర ఉన్నత విద్యాభివృద్ధికి కీలకంగా మారుతుందని, విశ్వవిద్యాలయ మౌలిక వసతుల అభివృద్ధి, పరిశోధనలకు ఇది తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు చందు, రాజేందర్, రాజు, ప్రవీణ్, చరణ్, అరుణ్, స్వామి, శ్రీనివాస్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో జర్నలిస్టులకు ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరం,, రాష్ట్ర కార్యదర్శి ఈ. చంద్రశేఖర్ ఆవేదన

హైదరాబాద్, మార్చి 20:అన్వేషనేత్రం ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో జర్నలిస్టులకు సంబంధించిన అంశాలు ప్రస్తావించకపోవడం దురదృష్టకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టెజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు ఈ. చంద్రశేఖర్ విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. బడ్జెట్‌లో సమాచార శాఖను పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు. మీడియా అకాడమీపై ఎలాంటి ప్రస్తావన లేకపోవడం, నిధుల కేటాయింపులు లేకుండా సంక్షేమ కార్యక్రమాలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. కనీసం అక్రిడిటేషన్లు కూడా ఇవ్వకుండా రెండు సంవత్సరాలుగా గడువు పొడిగింపులకే పరిమితం అవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరినా స్పందన లభించలేదన్నారు. బడ్జెట్‌పై రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఉత్తమ జర్నలిస్టు అవార్డులపై కూడా ఎలాంటి ప్రస్తావన లేకపోవడం నిరాశ కలిగించిందన్నారు. అక్రిడిటేషన్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, మహిళా జర్నలిస్టుల సమస్యలు వంటి కీలక అంశాలు బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించబడ్డాయని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీలో ఇండ్ల స్థలాల కేటాయింపుపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని కూడా బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం జర్నలిస్టుల్లో ఆందోళనకు దారితీస్తోందన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమంలో తెలంగాణ ప్రభుత్వం తమిళనాడు రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.
















అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# అనర్థదాయకం!

సామాన్యులకు ఎంతోకొంత ఊరటగానున్న ఆరోగ్యశ్రీ పథక సేవలను, రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం అనర్థదాయకం. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకాలను కలిపి హైబ్రిడ్ మోడ్‌లో యూనివర్సల్ హెల్త్ పాలసీని రూపొందించాలని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో అది జనాన్ని వైద్య ఆరోగ్య సేవలకు దూరం చేయడమే అవుతుంది. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న కుటుంబాలకు బీమా కంపెనీ ద్వారా కుటుంబానికి ఏడాదికి రూ.2.5 లక్షల వరకు, ఆపైన ఖర్చయితే ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు కవరేజ్ ఉంటుందన్నది ప్రచారానికి బాగానేవుంటుంది. దారిద్ర్య రేఖకు ఎగువున ఉన్న కుటుంబాలకు ఏడాదికి రూ.2 నుంచి 5లక్షల వరకు బీమా కవరేజ్‌ను అందిస్తామనీ ఇదంతా కలిపి యూనివర్సల్ హెల్త్ కవరేజి అని సర్కారు నమ్మబలుకుతోంది. రాష్ట్ర




విభజన అనంతరం 2015-16ల్లో ఎపిఎల్ కుటుంబాలకూ హెల్త్ కవరేజి అని ప్రచారం చేసి ప్రీమియంలు కట్టించుకున్నారేకానీ ప్రజలకు లబ్ధి చేకూరిన దాఖలాల్లేవు. తాజా పథకం ద్వారా 3257 రకాల వైద్య సేవలు అందజేస్తారని, ప్రతి రోగికి ఒక క్యూఆర్ కోడ్ ఇచ్చి అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్న అమాత్యుల మాట నీటిమీద రాతగానే మిగిలిపోవచ్చు. రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించగా తొలి దశలో ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందుల కళాశాలలో అమలు చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే వైద్య కళాశాలలు నైపుణ్యానికి, నాణ్యతకు, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తాయి. ప్రైవేటు యాజమాన్యాలు మెరిట్ పక్కనబెట్టి సంపన్నులకే సీట్లు ఇస్తాయి కనుక పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్యవిద్యకు దూరం అవుతారు. వ్యాపార దక్పథం ముందుకు వచ్చి పేదలకు వైద్యం అందుబాటులో లేకుండా పోతుంది. వైద్య ఆరోగ్య రంగం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండడం సరైనదని అనేక దేశాల్లో నిరూపితమైంది. యుకె, నెదర్‌ల్యాండ్స్ ఇంకొన్ని స్కాండినేవియన్ దేశాల్లో ఆదర్శవంతమైన ఆరోగ్య వ్యవస్థ నడుస్తోంది.


ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే! ప్రభుత్వ వైద్యం బలపడి ఉచితంగా అందిస్తేనే అది సాధ్యమవుతుంది. ప్రైవేట్ ఇన్సూరెన్సు కంపెనీలు వ్యాపారం చేస్తాయే కానీ సేవ చేయవు. అనర్థదాయకమైన ఈ నిర్ణయాలను ఉపసంహరించుకొని ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ఆరోగ్య సేవలను కొనసాగించాలి. సెల్ఫ్‌ఫైనాన్స్ పేరుతో మెడికల్ కాలేజీల్లో ఉన్న రిజర్వేషన్ సీట్లలో సగం సీట్లను లక్షలకు అమ్ముకునే జిఓ 107, 108ని రద్దు చేయాలి. ఇదిలావుండగా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో రాజ్యాంగాన్ని, సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉల్లంఘించి ప్రైవేటు పంప్డ్ స్టోరేజి హైడ్రో ప్రాజెక్టుకు అనుమతులిచ్చిన ప్రభుత్వం గురువారంనాటి క్యాబినెట్ సమావేశంలో వాటి సామర్థ్యం పెంచడం, నీటి కేటాయింపులను కూడా చేయడం దారుణం. జలవనరుల శాఖ మార్గదర్శకాలు, లభ్యతకు అనుగుణంగా కేటాయింపులకు ఆమోదం తెలిపామని చెబుతున్నా ఆచరణలో నదుల్లోని నీటిని విద్యుత్ ప్రాజెక్టులే పొందుతాయి కనుక దిగువనున్న ఆయకట్టు రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. కడప జిల్లా కొండాపురం మండలంలో చింత గ్రీన్ ఎనర్జీ కొప్పోలు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుకు ఏకంగా గండికోట రిజర్వాయర్‌ను లోయర్ రిజర్వాయర్‌గా ఉపయోగించడానికి ఆమోదం తెలపడం ప్రమాదకరం. గత వైసిపి ప్రభుత్వ పెద్దలు లంచాలు బొక్కి ఒప్పందాలు చేశారని అమెరికాలో కేసులు వచ్చిన సెకి చేసిన సత్యసాయి జిల్లా ముత్తుకుంట గ్రామంలో రూ.800 కోట్ల ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలపడం ద్వారా ఇప్పుడు కూడా గత పాలకుల విధానాలే కొనసాగుతున్నాయని చెప్పడమే అవుతుంది. సామాన్యులకు అందే వైద్య ఆరోగ్య సేవలను వారికి దూరం చేసి అదాని అంబానీ వంటి కార్పొరేట్లకు కాసులు కురిపించే విధానాలను ప్రభుత్వం విడనాడాలి. అటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి. లేకపోతే రాష్ట్ర ప్రజలకు హాని జరగడమేగాక ప్రభుత్వానికి కూడా రాజకీయంగా చేటు కలగవచ్చు

## ఎగుమతిదారులకు ప్రోత్సాహకాలు..!

### యుఎస్ టారిఫ్‌ల వేళ కేంద్రం కసరత్తు

న్యూఢిల్లీ :

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా విధించిన టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వడానికి కేంద్రం కసరత్తు చేస్తోంది. ట్రంప్ టారిఫ్‌లతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళనలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే భారత ఎగుమతిదారులకు మద్దతునిచ్చేలా ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టనుందని రిపోర్టులు వస్తోన్నాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తోందనే అక్కసుతో భారత్‌పై ట్రంప్ 50 శాతం టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఈ అధిక టారిఫ్‌ల వల్ల వస్త్రాలు, జౌళి ఉత్పత్తులు, ఆభరణాలు, రత్నాలు, వ్యవసాయ, మత్స్య సంబంధిత ఉత్పత్తుల ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోన్న నేపథ్యంలో కేంద్రం ప్రోత్సాహక చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా చిన్న ఎగుమతిదారులు ఎదు ర్కొంటున్న ద్రవ్య పరిమితులను పరిష్కరించాలని కేంద్రం యోచన. అదే విధంగా కంపెనీలపై నిర్వహణ భారం తగ్గించేలా చర్యలు తీసుకోవడంతో పాటుగా ఎగుమతులకు సంబంధించిన రంగాల్లో ఉద్యోగ భద్రతను కల్పించడం,





# కంపెనీలు జిఎస్‌టి ఫలాలను బదిలీ చేయాలి

### ప్రతీ రూపాయి వినియోగదారుడికి చేరాలి
### వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్

న్యూఢిల్లీ :

జిఎస్‌టి కౌన్సిల్ తగ్గించిన పన్ను రేట్లను కంపెనీలు వినియోగదారులకు బదిలీ చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. జిఎస్‌టి తగ్గింపు ద్వారా ఆదా అయిన ప్రతీ రూపాయిని వినియోగదారులకు అందించాలన్నారు. అదే విధంగా దేశీయ ఉత్పత్తులకు ఎక్కువ ప్రచారం కల్పించాలని సూచించారు. భారతీయుల కష్టార్జితంతో ఇక్కడి భూమిలో పండిన ఉత్పత్తులకు మద్దతును అందించాలన్నారు. స్వదేశీ ఉత్పత్తులు దేశంలోని ప్రతీ మూలకు చేరినప్పుడు అవి ఆర్థిక విలువతో పాటు దేశ స్వావలంబనను సూచిస్తాయన్నారు. జిఎస్‌టి శ్లాబులను 5, 18 శ్లాబులకు పరిమితం చేస్తూ బుధవారం జిఎస్‌టి కౌన్సిల్ తీర్మాణం చేసిన విషయం తెలిసిందే. కొత్త పన్ను రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి పియూష్ గోయల్ తగ్గిన రేట్లను వినియోగదారులకు బదిలీ చేయాలని కంపెనీలకు, విక్రేతలకు సూచించారు.




## రుణాల విస్తరణకు డిమాండ్ : ఎస్‌బిఐ ఛైర్మన్

జిఎస్‌టి కౌన్సిల్ పన్ను రేట్లను 5 శాతం, 12 శాతానికి పరిమితం చేయడం పరోక్ష పన్ను సంస్కరణల్లో ఒక మైలురాయి అని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి అన్నారు. గతంలో 12 శాతం, 18 శాతం పన్ను విధించబడిన గృహోపకరణాలు ఇప్పుడు 5 శాతంలోకి వచ్చాయన్నారు. ఇది తక్కువ ఆదాయం కలిగిన వారికి ఉపశమనం అందిస్తుందన్నారు.. ఎక్కువ వినియోగ శక్తితో, డిమాండ్, రుణ విస్తరణ పెరిగి ఆర్థిక వృద్ధికి దోహదం చేయనుందని సిఎస్ శెట్టి అన్నారు. బీమా రంగం తక్కువ ప్రీమియంతో మెరుగైన రక్షణ కవరేజీ సహా బీమా వినిమయం విస్తరణకు దోహదం చేయనుందన్నారు. రాబోయే త్రైమాసికాల్లో జిడిపి వృద్ధికి సానుకూల ప్రభావం చూపుతుందన్నారు.





అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

## ప్రభావం చూపని జిఎస్‌టి శ్లాబుల తగ్గింపు

ముంబయి :

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) శ్లాబుల తగ్గింపు మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపలేకపోతోంది. ఆర్థిక వ్యవస్థలో ఉన్న బలహీనతలు, అమెరికా టారిఫ్‌ల భయాలు ఇప్పటికీ ఇన్వెస్టర్లను వెంటాడుతున్నాయి. జిఎస్‌టి శ్లాబులను 5, 12 శాతాలకు తగ్గించడం ద్వారా మార్కెట్లు పరుగులు పెడతాయని ప్రభుత్వ వర్గాలు ఊహించినప్పటికీ.. ఆచరణలో భిన్నంగా ట్రేడింగ్ అవుతోన్నాయి. గురువారం, శుక్రవారం సెషన్‌లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ రోజు రోజుకు పడిపోతూ చరిత్రలోనే ఎప్పుడూ లేని కనిష్ట స్థాయి 88.27కు దిగజారింది. విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడంతో వారాంతం సెషన్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు మిశ్రమంగా నమోదయ్యాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 7.25 శాతం తగ్గి 80,710.76 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 7 పాయింట్లు పెరిగి 24,641 వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం సెషన్‌లోనూ సెన్సెక్స్ 150 పాయింట్ల ర్యాలీతో సరిపెట్టుకుంది. వారాంతం సెషన్‌లో బిఎస్‌ఇలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండిస్టీస్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉండగా.. ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ షేర్లు అధికంగా నష్టపోయాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 0.20 శాతం, స్మాల్ క్యాప్ 0.19 శాతం చొప్పున పెరిగాయి. ఆటో రంగం 1.125 శాతం, లోహ రంగం 0.68 శాతం, మీడియా 0.59 శాతం చొప్పున పెరగ్గా.. ఐటి రంగం ఏకంగా 1.44 శాతం నష్టపోయింది. ఇదే బాటలో ఎఫ్‌ఎంసిజి 1.42 శాతం, రియాల్టీ 1.16 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.







తెలంగాణ ప్రభుత్వ విప్ గా నియమితులైన సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు.. అమ్మవారి ఆశీస్సులతో నకిరేకల్ నియోజకవర్గం ప్రజలకు మరింత సేవలు అందిస్తానన్ని వేడుకున్నారు.




ఉగాది పర్వదిన సందర్భంగా... , ప్రభుత్వ విప్ గా, నియమించబడిన నకిరేకల్ శాసనసభ్యులు..., గౌరవ: శ్రీ వేముల వీరేశం అన్నగారికి హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు. శ్రీమతి గాదే గీత, అడ్వకేట్ ఒ కాంగ్రెస్ నాయకురాలు




బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల ఆరాధ్య దైవం నకిరేకల్ అభివృద్ధి ప్రదాత గౌరవ శ్రీ వేముల వీరేశం అన్నగారికి ప్రభుత్వ విప్ బాధ్యత ఇవ్వడం నాకు చాలా సంతోషంగా ఉంది ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నకిరేకల్ నియోజకవర్గంలో త్వరలో జరుగుతాయి కంగ్రాచులేషన్స్ అన్నయ్య.

మీ

జిట్ట చిన్నస్వామి నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీ



అసంబ్లీ లో మంత్రి సీతక్క మాట్లాడుతూ

ఆడబిడ్డలను అవమానించడమే పనిగా పెట్టుకుంది..

ఇంటా, బయటా ఇప్పటికీ ఆడవారిని ఆ పార్టీ నేతలు అణగదొక్కుతున్నారు..

మహిళలకు ఇవ్వాల్సిన 3000 కోట్ల వడ్డీలను దీ=ూ చెల్లించకుండా మోసం చేసింది..

ఆడబిడ్డలు రూపాయి రూపాయి పోగేసి ఆదా చేసిన నిధులను కాజేసింది..

ఆడబిడ్డలకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నాం..

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో పనిచేస్తున్నాం..

## శాసనమండలి, శాసనసభలో కొత్తగా నియమితులైన ప్రభుత్వ విప్‌లు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.




ప్రభుత్వ విప్‌లుగా నియమితులైన ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్ గారు, బల్మూరు వెంకట్ నర్సింగరావు గారు, ఎమ్మెల్యేలు వేముల వీరేశం గారు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు, విజయ రమణారావు గారు మర్యాద పూర్వకంగా కలవగా, ముఖ్యమంత్రి గారు వారికి అభినందనలు తెలిపారు.

















శాసనసభ విప్ గా నియమితులైన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీ మీనాక్షి నటరాజన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన., గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మధుయాశ్కీ గౌడ్ గారు పాల్గొన్నారు..

## ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన.,గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం





అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంక్షేమ సంఘం. శాసనసభ విప్ గా నియమితులైన నేపథ్యంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని, గౌరవ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన.,గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారుఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, శంకర్ నాయక్, గౌరవ ఎమ్మెల్యేలు బాలునాయక్, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి గారు పాల్గొన్నారు..

## మర్యాదపూర్వకంగా కలిసి అభి నందనలు





అన్వేషనేత్రం ప్రతినిధి

కొత్తగా రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియమితులైన నేపథ్యంలో గౌరవ ఐటీ శాఖ మంత్రి వర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారిని, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి గారిని, మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభి నందనలు తెలిపి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా పెద్దల సూచనలు మేరకు సభా గౌవరాన్ని పాటిస్తూ ముందుకు వెళతాననీ తే లిపినారు గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు



## మర్యాదపూర్వకంగా కలిసిన., గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు








అన్వేషనేత్రం ప్రతినిధి

శాసనసభ విప్ గా నియమితులైన నేపథ్యంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని, గౌరవ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన., గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, శంకర్ నాయక్, గౌరవ ఎమ్మెల్యేలు బాలునాయక్, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి గారు పాల్గొన్నారు..









## చిన్నకాపర్తి నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ చీఫ్ విప్ ఘన సన్మానం



అన్వేషనేత్రం ప్రతినిధి

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారు ప్రభుత్వ చీఫ్ విప్‌గా నియమితులైన సందర్భంగా జిల్లా నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ మేరకు చిన్నకపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల మాధవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వీరేశం గారికి తగిన గుర్తింపు లభించిందని, చీఫ్ విప్‌గా ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు వెంకటేష్, మాజీ వార్డ్ మెంబర్ మెట్టు నాగ శంకర్, వలిగొండ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తోఫా కిట్లను పంపిణీ







అన్వేషనేత్రం ప్రతినిధి



నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని మైనార్టీ సోదరులకు ప్రభుత్వం తరపున అందిస్తున్న "తోఫా పంపిణీ కార్యక్రమం" ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొని, మైనార్టీ సోదరులకు తోఫా కిట్లను పంపిణీ చేశారు.. ప్రభుత్వం ప్రతి వర్గం సంక్షేమానికి కట్టుబడి ఉందని, పండుగలను ఆనందంగా జరుపుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీరని అన్యాయం.

అన్వేషనేత్రం ప్రతినిధి

బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్.
రాష్ట్ర జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు 3.4 శాతం నిధులా ఇదెక్కడి న్యాయం..?
అప్పులేమో బీసీలకు..! సంపదేమో అగ్రవర్ణాలకా..?
బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ప్రవేశ పెట్టిన మొత్తం 3,24,234 లక్షల కోట్ల బడ్జెట్లో 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 12,511 కోట్లు, 3.8 శాతం నిధులు కేటాయించి బీసీల గొంతుకోసి తీరని అన్యాయం చేశారన్నారు. గత సంవత్సరం రాష్ట్ర బడ్జెట్లో బీసీల లెక్కలు లేవనే సాకుతో కేవలం 11,000 కోట్లు కేటాయించిందని కానీ ప్రస్తుతం స్పష్టమైన లెక్క ప్రభుత్వం తేల్చిన తర్వాత కూడా కొత్త సీసాలో పాత చింతకాయ పచ్చడి అన్న చందంగా ప్రస్తుత బడ్జెట్ ఉందని ఎద్దేవాచేశారు. ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు పెంచి బ్రతుకులు మారుస్తామని ప్రగల్భాలు పలికి రిజర్వేషన్లు పెంచకపోగా తగ్గించి స్థానిక ఎన్నికలు నిర్వహించి బీసీల గొంతుకోశారన్నారు. కనీసం బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం శూన్యంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్తో బీసీలకు ఒరిగిందేమీ లేదని 56 శాతం ఉన్న బీసీలకు కేవలం 3.4 శాతం నిధులు బడ్జెట్లో కేటాయిస్తే ఏవిధంగా బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర సంపద సృష్టించేది, ఉత్పత్తి చేసేది బీసీలని, సగానికిపైగా పన్నులు కట్టేది బీసీలన్నారు. అప్పులేమో బీసీలకు సంపదేమో అగ్రవర్ణాలకా అని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ నిధులు రెండున్నర కోట్ల బీసీ జనాభాకు పంచితే చాక్లెట్లు బిస్కెట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఇప్పటికే గ్లోబలైజేషన్ లిబరైజేషన్ మార్పుల తర్వాత పెద్ద ఎత్తున యాంత్రీకరణ జరగడంతో పెద్ద పరిశ్రమలు కంపెనీలు రావడంతో చేతివృత్తులు కులవృత్తులు దెబ్బతిన్న కారణంగా బీసీల బ్రతుకులు రోడ్ల పాలవుతున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని 40 వేల కోట్లు కేటాయించి బీసీలపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. అంతేకాకుండా 30 వేల కోట్ల రూపాయలతో బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టి అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, బీసీ యువజన సంఘం నాయకులు శేరి రవీందర్, జక్కలి సాయి కంబాలపల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కట్టెకోలు దీపెందర్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,

# తెలంగాణ ప్రజా పాలన- రైతు ఉత్సవాలు







అన్వేషనేత్రం ప్రతినిధి

నిన్న సిద్దిపేట జిల్లా, నంగునూర్ మండలం నర్మెట్ట గ్రామంలో తెలంగాణ ప్రజా పాలన- రైతు ఉత్సవాలు కార్యక్రమాన్ని తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు గారు, వాకాటి శ్రీహరి గారు , సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారు , ఎంపీ రఘునందన్ రావు గారు మరియు తదితరులతో కలిసి ప్రారంభించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు. రైతులు ఆదాయ పంటలపై దృష్టి పెట్టాలి, అయిల్ ఫామ్ పంటను సాగుచేస్తే మంచి లాభాలను పొందవచ్చు. ఆయిల్ పంటను వేసేందుకు ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలు అందిస్తున్నది . నేను కూడా 30 ఎకరాల ఆయిల్ ఫామ్ పంటను సాగుచేస్తున్న చాలా సులభంగా మరియు ఆదాయం వస్తోందని వివరించడం జరిగింది. ఇంకా తెలంగాణ రాష్ట్రంలో ఆదాయ పంటల సాగుని పెంచాల్సిన అవసరం ఉంది.



# తుంగతుర్తి శాసనసభ్యులు గౌ "శ్రీ మందుల సామెల్ గారి ఇంటి మీద చేసిన బిజెపి గుండాల దాడిని ఖండించిన డా"రాపోలు రాములు గారు







అన్వేషనేత్రం ప్రతినిధి

మొన్న గౌ" శాసనసభ్యులు మందుల సామెల్ గారు చేసినటువంటి వ్యాఖ్యలను కొంతమంది బిజెపి చదువుకోని మూర్ఖులు దానిని తప్పుగా అర్థం చేసుకొని ఎమ్మెల్యే గారి ఇంటి మీద దాడి చేయడం జరిగింది. ఈ దాడి విషయం తెలుసుకున్న బోడుప్పల్ మాదిగ సామాజిక వర్గ సభ్యులందరూ కూడా సామెల్ గారికి సంఘీభావం తెలిపి జరిగిన దాడిని తీవ్రంగా ఖండించడం జరిగింది . ఈ సందర్భంగా రాపోలు రాములు గారు మాట్లాడుతూ సమాజం లో అన్ని జాతులకు క్రూర మృగాల చర్మం వలిచి చెప్పులు కుట్టి అందరికీ అందించిన మాకు మీ చర్మం వలిచి మిమ్మల్ని సరి చేయటం పెద్ద పని కాదు. భవిష్యత్తులో ఇలాంటివి ఎక్కడ జరిగినా కూడా దాడికి ప్రతి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డా" రాపోలు రాములు గారు, చిలుక భాస్కర్, గడ్డం యాదగిరి, బొల్లారం మహేష్, చీరాల నర్సింహ,కిష్టయ్య, ప్రవీణ్, కట్కం రాజేష్, రామ క్రిష్ణ రెడ్డి,ఎర్ర యాదగిరి, దండు రమేశ్, దండు కృష్ణ, బాల స్వామి, నర్సింగ్ రావు, రామచందర్,దుర్గయ్య, సారయ్య,మాదిగ సామాజిక వర్గ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు భారీ షాక్

## ఉప్పల్ నియోజకవర్గం లో బీర్ఎస్ పార్టీ వీడుతున్న నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ లో భారీ ఎత్తున చేరికలు







అన్వేషనేత్రం ప్రతినిధి

ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. లక్ష్మీనారాయణ కాలనీ బిఆర్ఎస్ నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారుఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారు అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారుకాంగ్రెస్ పార్టీ లో చేరినవారు, ఉప్పల్ డివిజన్ లక్ష్మీనారాయణ కాలనీ పెద్దలు రాములు గారు,సత్తయ్య గారు, వెంకటయ్య గారు,బిక్షపతి గారు,సత్యనారాయణ గారు,రఘుపతి రెడ్డి గారు,ప్రశాంత్, నరేష్, జాకర్, లింగాచారి, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్, బొడ్డు రఘు,మరియు ఉప్పల్ నాయకులు పాల్గొన్నారుఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు లూకాస్ గారు, వెంకట్ రెడ్డి గారు, సురేందర్ రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి, గణేష్ నాయక్, ఉపేందర్ రెడ్డి, ఆగం రెడ్డి, మొలకలపల్లి రాజేష్ ముదిరాజ్, సుంకు శేఖర్ రెడ్డి,విజయకుమార్, బాలయ్య బాబు,కిషన్ నాయక్, సత్తిరెడ్డి, రాజన్న, ధర్మేందర్ నాయక్, జంగయ్య, వాసు నాయక్, సుమన్ నాయక్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి వారధులు - పరమేశ్వర్ రెడ్డి











అన్వేషనేత్రం ప్రతినిధి

ఉప్పల్ నియోజకవర్గం కమలానగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఈరోజు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి గారికి పుష్పగుచ్ఛం అందజేసి తమను పరిచయం చేసుకున్నారు. కాలనీ అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ తరఫున పరమేశ్వర్ రెడ్డి గారికి పలు వినతులు తెలియజేశారుదీనిపై స్పందించిన పరమేశ్వర్ రెడ్డి గారు కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారుఅలాగే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, కాలనీ అభివృద్ధి కోసం కాలనీ వాసుల సహకారంతో ముందుకు సాగాలని పరమేశ్వర్ రెడ్డి గారు సూచించారు. ఈ కార్యక్రమంలో కమలానగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దశరథ్ గారు,ప్రధాన కార్యదర్శి నవీన్ చౌదరి గారు,కోశాధికారి వెంకటకృష్ణయ్య గారు,సంయుక్త కార్యదర్శి నమ్ము ల రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు పార్థసారథి, ముఖ్య సలహాదారులు రాజేశ్వర్, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు సురేష్, కాలనీవాసులు మురళి పంతులు, సత్య తదితరులు పాల్గొన్నారు



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట





## లివింగ్ స్టోన్ బెంచ్‌కే పరిమితం కానున్నాడా?

ఆడింది 13 సీజన్లు.. ఓ సారి ఛాంపియన్.. రెండు సార్లు రన్నరప్.. నాలుగు సార్లు ప్లే ఆఫ్స్.. ఇంకో మూడు సార్లు ఆరో స్థానం.. మరో మూడు సార్లు అట్టడుగు స్థానం.. ఐపీఎల్‌లోకి లేటుగా ఎంట్రీ ఇచ్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రస్థానమిది.! చూస్తుండగానే పాయింట్ల పట్టికలో పైకెళ్లడం.. చడీచప్పుడు లేకుండా ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లడం ఆరెంజ్ ఆర్మీకి వెన్నతో పెట్టిన విద్య.! జట్టును నడిపించేది ఎవరైనా పెర్ఫామెన్స్‌లో ఏమాత్రం తేడా ఉండదు.! టీమ్ బ్యాలెన్స్‌లో మార్పు కనిపించదు. రెండు వైపులా పదునున్న కత్తిలా ఇటు బ్యాటింగ్ అటు బౌలింగ్‌లో ఇరగదీసి ప్రత్యర్థి తలవంచడం సన్‌రైజర్స్ స్టైల్.. దాంతో ధనాధన్ లీగ్‌లో నిలకడకు మారుపేరుగా నిలిచిన సన్‌రైజర్స్.. నయా సీజన్‌లోనూ ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. విధ్వంసకర బ్యాటింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఆరెంజ్ ఆర్మీ గతేడాది తీవ్రంగా నిరాశపర్చింది. మరీ ఈసారి ఆరెంజ్ ఆర్మీ తమ సత్తా చూపిస్తుందా? 10 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించుతుందా.. మరోసారి ఛాంపియన్‌గా నిలుస్తుందా?అనేది చూడాలి.!

# సన్‌రైజర్స్ కొత్త కెప్టెన్‌గా ఇషాన్ కిషన్



2026 ఐపీఎల్? ప్రారంభానికి ముందు సన్?రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ కీలక ప్రకటన చేసింది. గాయం కారణంగా తమ రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ లీగ్?లో ప్రారంభ మ్యాచ్?లకు దూరం కానున్నాడు. దీంతో జట్టుకు కొత్త కెప్టెన్?ను అనౌన్స్ చేసింది. యంగ్ టాలెంటెడ్ బ్యాటర్ ఇషాన్? కిషన్? తమ కొత్త కెప్టెన్?గా ప్రకటించింది. ఇక మరో డాషింగ్ బ్యాటర్ అభిషేక్ శర్మను వైస్?కెప్టెన్?గా ప్రమోట్ చేసింది. కమిన్స్ గైర్హాజరీలో ఈ ఇద్దరూ జట్టును నడిపించనున్నారు. అయితే కమిన్స్? గాయం నుంచి పూర్తిగా కోలుకొని వచ్చిన తర్వాత మళ్లీ అతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తారు. ఈ మేరకు స్పష్టతనిస్తూ సన్?రైజర్స్ సోషల్ మీడియాలో పోస్టు షేర్ చేసిది. కాగా, ఈ కొత్త ఎడిషన్? సన్?రైజర్స్ మ్యాచ్?తోనే ప్రారంభం కానుంది. మార్చి 28న సన్?రైజర్స్-ఆర్సీబీ బెంగళూరు చిన్నస్వామి వేదికగా తలపడనున్నాయి. అయితే కొన్ని నెలలుగా కమిన్స్ వెన్ను నొప్పితో ఆటకు దూరమయ్యాడు. గతేడాది యాషెస్ సిరీస్? మధ్యలోనే వైదొలిగాడు. ఈ సిరీస్?లో ఒకే ఒక్క టెస్టు మ్యాచ్ ఆడాడు.

ఆ తర్వాత టీ20 వరల్డ్?కప్ టోర్నమెంట్?కు సైతం కమిన్స్ దూరంగా ఉన్నాడు. అయితే ఐపీఎల్ ప్రారంభం నాటికి కోలుకుంటాడని ముందుగా భావించారు. కానీ, కమిన్స్ ఫుల్ ఫిట్?గా వచ్చేందుక ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో సన్?రైజర్స్ ఈ ప్రకటన చేసింది. అయితే కమిన్స్ నాయకత్వంలో సన్?రైజర్స్ బలమైన జట్టుగా తయారైంది. దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థులకు వణుకు పుట్టించింది. జట్టులోని ఆటగాళ్లంతా అగ్రెసివ్ అప్రోచ్?తో తొలి బంతి నుంచే బౌండరీలు బాదడం అలవాటుగా మార్చుకున్నారు. ఫలితంగా ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోర్లు బాదిన జాబితాలో తొలి నాలుగు స్థానాలు సన్?రైజర్స్ పేరిటే నిలిపారు. 2024లో ఆర్సీబీపై 20ఓవర్లలో సన్?రైజర్స్ 287-3 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఐపీఎల్?లో ఓ జట్టు చేసిన అత్యధిక స్కోర్ ఇదే. ఆ తర్వాత 286-6 (2025లో), 278-3 (2025లో), 277-3 (2024లో) వరుస స్థానాలు సన్?రైజర్స్?వే కావడం విశేషం. ఇక కమిన్స్ రాక ఆలస్యం కానుండడంతో ఓపెనర్లు ఇషాన్- అభిషేక్?కు ప్రమోషన్ దక్కినట్లైంది. అయితే ప్రస్తుతం ఇషాన్ వయసు 27ఏళ్లు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



## అది బ్రేకింగ్ న్యూస్ కాదు!

అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ఓ వ్యాపారవేత్తతో పెళ్లిపీటలెక్కబోతున్నదని గత కొన్ని రోజులుగా సోషల్‌మీడియాలో వార్తలొస్తున్నాయి. తాజాగా వీటిని ఆమె వ్యక్తిగత టీమ్ ఖండించింది. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఒకరి వ్యక్తిగత జీవితం గురించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించింది.'అనుష్క శెట్టి వయసుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వార్తల్ని ప్రచారం చేస్తున్నారు. మరి హీరోల వయసు విషయంలో మీలో ఆ ఉత్సాహం ఎందుకు కనిపించడం లేదు?' అని ప్రశ్నించింది. 'తన వ్యక్తిగత జీవితం విషయంలో అనుష్క గోప్యతను పాటిస్తుంది. పెళ్లి అనేది వ్యక్తిగత విషయం. అది బ్రేకింగ్ న్యూస్ ఎంత మాత్రం కాదు. వార్తల్ని ప్రచురించే ముందు నిజానిజాలేమిటో తెలుసుకోం డి' అంటూ అనుష్క టీమ్ పేర్కొన్నది.



## ఉస్తాద్ ప్రీ ఈవెంట్‌లో కుల ప్రస్తావన

క్షమాపణలు చెప్పిన పార్థీబన్

'ఉస్తాద్ భగత్ సింగ్' ఈవెంట్‌లో తన స్పీచ్‌లో ఉపయోగించిన పదాలపై నటుడు, దర్శకుడు పార్తిబన్ క్షమాపణలు చెప్పారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో విలన్‌గా నటించిన పార్తిబన్ ఆ ఈవెంట్‌లో మాట్లాడిన స్పీచ్‌పై విమర్శలు వచ్చాయి. తనను తాను వేదికపై పరిచయం చేసుకుంటూ కులం పేరును ప్రస్తావించారు. అలా మాట్లాడినందుకు క్షమాపణలు చెబుతూ తాజాగా పోస్ట్ పెట్టారు. నేను తప్పు చేస్తే వెంటనే సరిదిద్దుకునే వ్యక్తిని. నిజం చెబుతున్నాను.. ఉద్దేశపూర్వకంగా అలా మాట్లాడలేదు. నేను కులవ్యవస్థను తప్పుపడుతూ ఎన్నో సినిమాలు చేశాను. అలాంటి నేను ఉద్దేశపూర్వకంగా ఎందుకు మాట్లాడతాను. అనుకోకుండా తప్పు జరిగింది. స్పీచ్ మధ్యలో నోరు జారాను. ఇన్నేళ్ల నా అనుభవంలో ఇలా కులం పేరు ప్రస్తావించడం ఇదే మొదటిసారి. మరోసారి ఇలా జరగకుండా జాగ్రత్త పడతాను' అని పార్తిబన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.



## వసూళ్లు ఖాయం.. ఎంతనేది చెప్పలేను

### ఉస్తాద్‌పై దర్శకుడు హరీష్ శంకర్

ఈ ఉగాది 'ఉస్తాద్ ఉగాది'గా మారనుందని దర్శకుడు హరీష్ శంకర్ అన్నారు. అగ్రహీరో నుంచి పూర్తిస్థాయి కమర్షియల్ సినిమా వచ్చి చాలా రోజులవుతోంది. ఈ చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. మిగతా సినిమాలకు ఉన్న టికెట్ రేట్లు మన సినిమాకు తెలంగాణలో రాలేదు. అందుకే ఇది ఎంత వసూళ్లు చేస్తుంది అని నేను చెప్పలేను. రూపాయి ఎక్కువ చేస్తుందా.. తక్కువ చేస్తుందా అని చెప్పలేను. కానీ, ఒక విషయం మాత్రం చెప్పగలను.. ఇది చూసిన తర్వాత 'ఇలాంటి సినిమా వచ్చి చాలా రోజులైంది' అని అందరూ అనుకుంటారు. పవన్ కల్యాణ్ నుంచి అభిమానులు ఏం కోరుకుంటారో అన్నీ ఇందులో ఉన్నాయి. నేను రికార్డులను మనసులో పెట్టుకోలేదు. ఎందుకంటే అవి విడుదల తేదీల ఆధారంగా ఉంటాయి. మనం ఒకటి తలిస్తే.. దైవం ఒకటి తలచినట్లు మార్చి 26న రావాల్సిన చిత్రం ఇప్పుడు విడుదలవుతోందని అన్నారు. సినిమా కలెక్షన్లు ఎప్పుడూ విడుదల తేదీ పైనే ఆధారపడి ఉంటాయి. సంక్రాంతికి వస్తే ఒకలా, సమ్మర్‌లో మరోలా.. ఏ సినిమా లేకపోతే ఇంకోలా.. ఇలా మారిపోతూ ఉంటాయి. అందుకే నేను రికార్డుల గురించి ఆలోచించట్లేదు. ఎక్కడా డబ్బు వృథా చేయకుండా ఈ సినిమాను తీశాను. ఎడిట్ చేయకముందు ఫస్ట్ హాఫ్ నిడివి 1.19 గంటలంతే. అందులో నుంచి ఫైల్‌లో కొంచెం తీసేశాం. సెకండ్ హాఫ్ కూడా అంతే తక్కువ నిడివి వచ్చింది. అందుకే నాకు ఎడిటింగ్ వర్క్ చాలా తక్కువ అయింది. పవన్ కల్యాణ్ వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. ఇక చివరి నిమిషంలో ఒక హీరోలాగా ఎంటర్ అయిన మా బావ తమన్‌కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. అడగ్గానే 10, 12 రోజుల్లో పూర్తి చేశాడు. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఫస్ట్ తన గురించే మాట్లాడుకుంటారు' అని హరీశ్ శంకర్ అన్నారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434